రాగం :

తాళం :

రచన : సత్యవాడ సోదరీమణులు

సంగీతం :

గానం :

# 117. ఇదే ఉగాది

ప॥ ఇదే ఇదే ఉగాది ఇది నూతనవత్సరాది

నవజీవన ఆశయ సౌధాలకిదే పునాది ॥ఇదే ఇదే॥

చ॥1 కొత్త చిగురులను తొడిగీ పులకించే మావి గున్నా

కొత్త కొత్త కోర్కెలేవో మొలిచే ప్రతి ఎదలోన

చైతన్యము వెల్లివిరిసె యువజన హృదయాలలోన

వాసంతపు శోభ మెరిసె అవనిలోని అణువణువున ॥ఇదే ఇదే॥

చ॥2 చేదు తీపి కలగలిపిన పచ్చడి చవులూరించెను

మనసులలో ఈ వేళ మంచి తలపు లుదయించెను

పేదవారి గుండెలలో ఆశలు చిగురించినట్లు

మధుమాస మధోదయాన మోదుగు పూవులు విరిసెను ॥ఇదే ఇదే॥